National Seminar
CRR College(A),Eluru
8.2.19.

సాక్షి 24/7 పశ్చిమగోదావరి

శనివారం 9-2-2019

WEST GODAVARI

గరిష్టం 31.0° / కనిష్టం 19.0°

పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలు

రాష్ట్ర మహిళా కమిషన్ వైస్‌చైర్మన్ నన్నపనేని రాజకుమారి

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న నన్నపనేని రాజకుమారి తదితరులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : మహిళలు ఎన్ని కష్టాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని రాష్ట్ర మహిళా కమిషన్ వైస్‌చైర్మన్ నన్నపనేని రాజకుమారి చెప్పారు. స్థానిక సీఆర్‌రెడ్డి కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ మహిళా పార్లమెంటరీ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులకు ఏ మాత్రం తీసిపోరని అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారన్నారు. ఒక తల్లిగా, ఒక అక్కగా, చెల్లెలుగా, భార్యగా, అత్తగా తమ బాధ్యతలను నిర్వహిస్తూనే అన్ని రంగాల్లో తమ శక్తియుక్తులను ప్రదర్శిస్తూ ఎన్నో ఉన్నత పదవులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఏలూరు డీఐజీ పాలీమనే సమస్య మాట్లాడుతూ పిల్లలకు కన్నతల్లిదండ్రులు మొదటి గురువని తల్లిదండ్రులను చూసి పిల్లలు నేర్చుకుంటారని కాబట్టి తల్లిదండ్రులు ఆదర్శవంతంగా జీవించాలన్నారు. మహిళలు స్వయం నిర్ణయాలు రాలా తెలివిగా తీసుకోవాలని, ఇబ్బందులుపడే విధంగా ఎటువంటి నిర్ణయాలు తొందరపడి తీసుకోరాదన్నారు. రాష్ట్ర ఆర్‌ఈఆర్‌ఏ డైరెక్టర్ ముళ్లపూడి రేణుక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అనుకున్నది సాధించడం సాధ్యమేనని, ఒక గోల్ పెట్టుకుని కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, డైరెక్టర్ ఆర్.సుజాత, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యురాలు కాకర్ల లక్ష్మీ, సీఆర్ రెడ్డి కాలేజ్ ప్రిన్సిపాల్ కేవీ రామరాజు, కరస్పాండెంట్ యూఎస్ రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Dr.K.N.Rao attended the National Seminar held at CRR college (A),Eluru on 8.2.19.